# సరికొత్తగా 'నిప్పో' ఉత్పత్తులు




కొత్త లోగోతో
జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదిత్యారెడ్డి

ఈనాడు, చెన్నై: బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ సంస్థ నిప్పో, 50 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా సరికొత్త లోగోను ఆవిష్కరించింది. కొత్తగా నిప్పో రాక్ పేరుతో డీజీ అల్కలైన్ బ్యాటరీ, నిప్పో ఎక్స్‌ట్రా హెచ్‌డీ డ్యూరబుల్ బ్యాటరీలను విపణిలోకి విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. కొత్త లోగో, డిజైన్లతో తమ ఉత్పత్తులు జూన్‌లో మార్కెట్లోకి వస్తాయని జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదిత్యారెడ్డి గురువారం ఇక్కడ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు కేంద్రంగా 'నిప్పో' ప్రయాణం ఆరంభమై, ఘనంగా కొనసాగుతోందని వివరించారు. పారిశ్రామికవేత్త పి.ఓబుల్‌రెడ్డి, జపాన్‌కు చెందిన మత్సుషిటా ఎలక్ట్రిక్ ఇండస్ట్రియల్ కంపెనీ (ప్రస్తుతం పానసోనిక్ హోల్డింగ్స్ కార్పొరేషన్) భాగస్వామ్యంతో ఏర్పడిన ఇండో నేషనల్ లిమిటెడ్ క్రమంగా ఎదిగిందని పేర్కొన్నారు. బ్యాటరీలు, టార్చ్‌లు, మస్కిటోబ్యాట్‌లు, ఎల్‌ఈడీ లైట్లు, ఎలక్ట్రికల్ ఉపకరణాలు ప్రాముఖ్యం పొందాయని, ఆధునాతన ఉత్పత్తులతో మరింతగా రాణిస్తామనే విశ్వాసాన్ని మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకానాథరెడ్డి వ్యక్తం చేశారు.